# వాస్తవం

శనివారం 1.08.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## పెట్టుబడులకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ





**సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా తీర్చిది ద్దుతామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడే తెలంగాణ తమ లక్ష్యమని పేర్కొన్నారు.


4లో..


# దాచేస్తే దాగునా ‘వాస్తవం’

**ఉన్నమాట రాస్తే ఉలుకెందుకు?**

**సంస్థ తరపున రంగంలోకి జర్నలిజం ముసుగేసుక్కు రియల్ బ్రోకర్లు**

**వాస్తవం పత్రిక విలేకర్లకు బెదిరింపులు**

**బెదిరిస్తే నిజాలు దాగుతాయా?**

**మరింత అధ్యయనమే వాస్తవం లక్ష్యం**

**వాస్తవం:హైదరాబాద్:**

మంచిర్యాల జిల్లాలో ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థపైన వివిధ రకాల మోసాలకు పాల్పడ్డారంటూ సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి.కొన్ని పత్రికల్లో కథనాలు కూడా ఇటీవల ప్రచురితం అయ్యాయి. వ్యవసాయ భూము లను ఫాం ల్యాండ్ పేరుతో అమ్ముతూ.. మోసాలకు పాల్పడుతున్నారని, శ్రీగంధం మొక్కలను పెంచి మీకు అధిక లాభాలు వచ్చేలా చేస్తామంటూ జనాలను బురిడీ కొట్టిస్తూన్నారంటూ అనేక ఆరోపణలు వస్తున్నాయి.ఈ విషయంలో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా.. వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో అమ్మవచ్చా? అధిక లాభాలు చూపించి జనాలను మోసం చేయవచ్చా? ఫాం ల్యాండ్స్ అమ్మాలంటే చట్టాలు ఏం చెబుతున్నాయి. వెంచర్లు వేసి కస్టమర్లకు చేస్తున్న రిజిస్ట్రేషన్లలో ఉన్న లొసుగొలు ఏంటి? అనే విషయాల మీద కొన్ని పత్రికల్లో కథనాలు రాగా కొందరు విలేకర్లపైన ఆ సంస్థ ఫిర్యాదులు చేసి కేసులు నమోదయ్యేలా చేసిన విషయాన్ని వాస్తవం పత్రికలో కే.ఆర్ ఉన్నమాట శీర్షికలో ఎవరి పేరును ప్రస్తావించకుండా అనేక విషయాలను రాస్తే...ఆ సంస్థ తరపున కొందరు బ్రోకర్లు ఉలిక్కిపడ్డారు. వాస్తవంలో వచ్చిన కథనం రాష్ట్రవ్యా ప్తంగా వివిధ సామాజిక మాధ్యమాల్లో వైరల్ కాగా ఈ విషయం మా మీదనే రాశారంటూ వాస్తవం పత్రిక విలేకర్లపై ఆ సంస్థ ఇస్తున్న ఎంగిలి మెతుకులు తింటూ అక్రమ సంపాదనకు మరిగిన కొందరు జర్నలిజం బ్రోకర్లు బెదిరింపులకు దిగడం గమనార్హం. శ్రీగంధం మొక్కలతో రియల్ వ్యాపారం జరిపితే అందులో ఎలాంటి మొక్కల పెంపకం లేదని పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఓ భారీ కుంభ కోణం రెండు రోజుల క్రితం వెలుగులోకి వచ్చింది. ఇలాంటి ఘటనలే తెలంగా ణలో కూడా జరగను న్నాయా? అని వాస్తవంలో కథనం ప్రచురితమైతే కొందరు ఉలిక్కిపడుతు న్నారు. ఎవరెన్ని బెదిరింపులకు పాల్పడినా ఉన్న విషయం చెప్పట మే వాస్తవం పత్రిక ప్రధాన లక్ష్యం. నిజంగా మంచిర్యాలలో శ్రీగంధం మొక్కలు బాగా పెరిగి కొనుగోలు దారులకు లాభాలు తీసుకొస్తే సంతోషమే. అయితే ఎలాంటి మొక్కల పెంపకం లేకుండా కొనుగోలుదార్లను మభ్యపెడితే అది ముమ్మాటికీ మోసమే. ఈ విషయంపైన ఎవరి పేరు ప్రస్తావించకుండా కే.ఆర్ ఉన్నమాటలో కథనం రాస్తే ఆ సంస్థ తరపున కొందరు బ్రోకర్ జర్నలిస్టులు గుమ్మడికాయ దొంగలు ఎవరు అంటే భుజాలు తడుముకు న్నట్లుగా వ్యవహరిం చడం చూస్తే నిజంగా ఈ వ్యవహారంలో ఖచ్చితంగా పెద్ద మోసమే జరిగినట్లుగా అనుమానాలు బలపడుతున్నాయి. ఈ వ్యవహారంపైన ప్రభుత్వ అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి అసలు విషయాలను వెలుగులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది.వాస్తవాలను చెప్పడమే పత్రికల ప్రధాన విధి. ఆ విధి నిర్వహిస్తున్న వాస్తవం పత్రికపైన కొందరు రియల్ జర్నలిజం బ్రోకర్లు బెదిరింపులకు పాల్పడితే నిజాలు దాగుతాయా? మరింత లోతైన అధ్యయనం వాస్తవం పత్రిక తరపున జరుగుతుంది.నిజానిజాలేంటే తప్పక తేల్చుతుందని పత్రిక ప్రధాన సంపాదకులు మానసాని కృష్ణారెడ్డి ప్రకటించారు.

## మంచిర్యాలలో రియల్ బురిడీ ?

**శ్రీగంధం మొక్కలతో వచ్చిన లాభమెంత?**

**విలేకర్లకు ఏటీఎంలా రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థ**

**అనుకూలంగా ఉంటే డబ్బులు..లేదంటే కేసులు**

**తాజాగా ముగ్గురిపైన కేసు నమోదు**

- కలం కావలి జనాలకా? రియల్ దందాలకా?
- ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారం సక్రమమేనా?
- సక్రమమైతే మీడియా సంస్థలకు డబ్బులు వెదజల్లడం ఎందుకు?
- ప్రశ్నించినవారిపైన కేసులు పెడితే అక్రమం సక్రమం అవుతుందా?
- రియల్ సంస్థని డబ్బుల కోసం వేధించిన పాత్రికేయులు
- ముగ్గురి మీద హడావిడిగా









# ఉద్యమ కెరటానికి కన్నీటి నీరాజనం



- పెద్ది కన్నుమూతతో ఓరుగల్లు శోకసంద్రం
- పోరాట యోధుడికి తుది వీడ్కోలు
- అంతిమ యాత్రకు వేలాదిగా తరలివచ్చిన జనం
- పాడె మోసిన కేటీఆర్, హరీశ్‌రావు
- కన్నీళ్లు పెట్టుకున్న హరీశ్‌రావు, ఎర్రబెల్లి,
- పాల్గొన్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు
- ఓరుగల్లు నుంచి నల్లబెల్లి దాకా..
- దారిపొడవునా అశేష జనవాహిని

**నర్సంపేట** : తెలంగాణ ఉద్యమ కెరటం, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం తెల్లవారుజామున కన్నుమూయగా, ఆయనకు పార్టీ శ్రేణులు, ఉద్యమ కారులు, అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. తెలంగాణ మలి దశ ఉద్యమనేతగా పరిచయమున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇక లేరన్న విషయం తెలుసుకుని ఓరుగల్లు శోక సంద్రంలో మునిగింది. హైదరాబాద్ నుంచి ప్రారంభమైన పెద్ది అంతిమ యాత్ర వరం గల్, దుగ్గొండి, నర్సంపేట మీదుగా స్వగ్రామమైన నల్లబెల్లి వరకు కొనసాగింది. ఆయన కడసారి చూపు కోసం అశేష జనవాహిని తరలివచ్చింది. దాదాపు 50వేలకు పైగా పార్టీల కతీతంగా ప్రజ లు తరలివచ్చి నివాళులర్పించి కన్నీటి పర్యంతమయ్యారు. ఆయ నతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వేలాదిగా కార్యకర్తలు భావోద్వేగానికి లోన య్యారు. దారి పొడవునా తమ అభిమాన నాయకుడిని చూసేందుకు నిరీక్షించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన పెద్దికి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించింది. పెద్ది అంతిమ యాత్రకు బీఆర్ఎస్ పార్టీ అంతా కదిలి వచ్చింది. ఆయనకు గుండెపోటు వచ్చినప్పటి నుంచి పార్టీ అంతా ఆయన వెన్నంటే ఉంది. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో కేటీ ఆర్, హరీశ్‌రావులు హుటాహుటిన హనుమకొండ కు వచ్చి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. పార్టీ అధినేత కేసీఆర్ రెండు సార్లు యశోద అసుపత్రికి వచ్చి పెద్ది ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. విదేశాల్లోని ప్రముఖ డాక్టర్లతో మాట్లా డారు. ఎట్లాయినా మా పెద్దిని బతి కించండి అంటూ డాక్టర్లను వేడుకున్నారు. ఐదు రోజుల పాటు కేటీఆర్, హరీశ్‌రా వు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఆస్పత్రి వద్ద ఉంటూ ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి అంతమ యాత్ర దారి పొడడువునా జనసంద్రంగా మారింది. హైదరాబాద్ నుంచి బయలుదేరిన పెద్ది పార్థివదేహం ఉమ్మడి జిల్లా సరిహద్దులోకి రాగానే ఎక్కడి అక్కడ అభిమానులు అంబులెన్స్‌లు ఆపి నివాళులర్పించారు. హ నుమకొండ అమరవీరుల స్తూపం వద్ద పెద్దికి పెద్ద ఎత్తున ఉద్యమకారులు, బీఆర్ ఎస్ శ్రేణులు శ్రద్ధాంజలి ఘటించారు. అక్కడి నుంచి ఆయన స్వగ్రామం నల్లబెల్లికి వెళ్లే క్రమంలో గిర్నిబావి నుంచి వేలాది మంది ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులతో అంతిమ యాత్ర మొదలైంది. అక్కడి నుంచి నర్సంపేట మీదుగా నల్లబెల్లి వరకు సాగిన అంతిమయాత్ర ఇసుక వేస్తే రాలనంత జనంతో నిండిపో యింది.బీఆర్ఎస్ నాయకత్వంతో పాటు నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లె, ప్రతి తండా అంతిమ యాత్రతో కదిలింది. దీంతో నర్సంపేట-వరంగల్, నర్సంపేట-మల్లంపల్లి ప్రధాన రహదారుల్లో సుమారు 3 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించగా పోలీసులు క్లియర్ చేశారు. పెద్ది అంతిమ యా త్రలో మంత్రి సీతక్క, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజ్ సారయ్య, ఎమ్మె ల్యేలు పల్లా రా జేశ్వర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ సబితా ఇం ద్రారెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రా రెడ్డి, జగదీశ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, బాల్క సుమన్, దాస్యం వినయ్‌భాస్కర్, అరూరి రమేశ్, నన్నపునేని నరేందర్, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఏనుగుల రాకేశ్‌రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# అపరిశ్రుభతకు నిలయం.. చెన్నూరు బస్టాండ్

**పట్టించుకోని అధికారులు...**

**అల్లాడుతున్న ప్రయాణీకులు**

**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

చెన్నూరు బస్టాండ్ అపరిశుభ్రతకు, అసాంఘిక కర్యాలకు నిలయంగా మారిందని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ మూత్రశాలల ముంధర నీరు నిలిచి కంపు కొడుతున్నా అధికారులకు పట్టింపు లేకుండా పోయిందని అంటున్నారు. దీంతో మహిళా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీంతో బస్టాండ్ వెనకాల మూత్ర విసర్జన చేయడంతో ప్రయాణ ప్రాంగణం దుర్వాసతో నిండిపో తోందని పలువురు ప్రయాణీకులు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల నుం డి చెన్నూరు 11 గంటల రాత్రి సమ యాల్లో ప్రయాణికులు చెన్నూరు బస్టాం డ్‌లో దిగుతున్నారు. ప్రయాణికులు. ఆ టైంలో ఎటు వెళ్లాలన్నా కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంటోంది. రాత్రి తొమ్మిది గంటల లోపే పల్లెటూర్లు సిరివంచే ,కాలేశ్వరం బస్సులు వెళ్లిపోతాయి. ఆ సమయంలో ఎటు పోవాలన్న పోలేని పరిస్థితి. రాత్రి 10:30 నుంచి 11 గంటల సమయంలో ఒక బస్సు వేమన పల్లి దాకా మరొక బస్సు కాలేశ్వరం దాక ఆర్టీసీ వాళ్లు నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు. రాత్రివేళల్లో ఎటూవెళ్ళలేక కనీసం బస్టాండ్‌లో ఉందామంటే సౌలత్‌లు లేక ప్రయాణీకులు అగచాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు చెన్నూరు బస్టాండ్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం మెరుగైన వసతులు కల్పించాలని, రాత్రివేళల్లో బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నారు.



# పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తీరని లోటు

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సంతాపం**

**వాస్తవం : భూపాలపల్లి**



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తనను తీవ్రంగా కలచివేసిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలి యజేశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డితో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గండ్ర గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించి, అంచెలంచెలుగా ఎదిగి, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. కేసీఆర్ పిలుపు మేరకు వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలను సమన్వయం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ ఫలితంగా ప్రజల మన్ననలు పొంది ఎమ్మెల్యేగా ఎన్నికై నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. పార్టీ భవిష్యత్తు, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై తామిద్దరం ప్రతిరోజూ కనీసం రెండుసార్లు మాట్లాడుకునే వాళ్లమని, పార్టీ బలోపేతంపై తరచూ చర్చించేవాళ్లమని గండ్ర తెలిపారు. అలాంటి ఆత్మీయ మిత్రుడు, సోదరుడు అయిన పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని, ఆయన లేని లోటు పార్టీకి, ప్రజలకు, వ్యక్తిగతంగా తనకు ఎప్పటికీ తీరనిదని గండ్ర వెంకట రమణారెడ్డి భావోద్వేగంతో నివాళు లర్పించారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్లు డీజే సౌండ్ సిస్టమ్‌లపై కఠిన చర్యలు**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ చట్టం అమలు**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వాస్తవం : గోదావరిఖని**

సాధారణ ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని,ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-08-2026 నుండి 01-09-2026 వరకు అమల్లో ఉంటాయని పరిస్థితులను బట్టి వీటి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం ఈ నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్ సిస్టమ్‌ల విని యోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కూడా పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.చిన్నపిల్లలు వృద్ధులు రోగులు విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి అంతరాయం కలగకుండా శబ్దకాలుష్యాన్ని నివారించేందుకు అధిక శబ్దంతో కూడిన డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం విధించినట్లు తెలిపారు వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజలను సమీకరించేందుకు డీజే సౌండ్ సిస్టమ్‌లను వినియోగిస్తున్నట్లు గమనించామని పేర్కొన్నారు.అయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మైక్ సెట్ వినియోగానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు కూడా 01-08-2026 నుండి 01-09-2026 వరకు అమల్లో ఉంటాయని పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# జీవో 69 రద్దు చేయాలి

**కార్మికుల వేతనాలు తగ్గించొద్దు**

**ఆప్ జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్**



**వాస్తవం : భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మున్సిపాలిటీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు సంబంధించిన జీవో నం.69ను రద్దు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో సుమారు 150 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారని, జీవో 69 అమలుతో వారి జీతాలు కేటగిరీల వారీగా రూ.5 వేల వరకు తగ్గే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే రూ.17,600 నుంచి రూ.21,500 వరకు వేతనాలు పొందుతున్న కార్మికుల జీతాలను తగ్గించడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సింది పోయి తగ్గించడం సరికాదని, ప్రభుత్వం వెంటనే జీవో 69ను రద్దు చేసి కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేసి, అవసరమైతే సీఎం నివాసాన్ని ముట్టడిస్తామని కార్మికులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎడ్ల సాయిలు, కార్తిక్, రమేష్, రాజు నాయక్ పాల్గొన్నారు.

# ఉత్తరాల ఉద్యమం చేపడుదాం

**ప్రతి ఒక్కరూ కలెక్టర్‌కు ఉత్తరాలు రాయాలి**

**బీఆర్ఎస్ నాయకులు వంటేరు ప్రతాపరెడ్డి**

**జనోదయ : మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లి,చెట్ల గౌరారం గ్రామాల పరిధిలో ఉన్న ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమను తరలించేందుకు రెండు గ్రామాల ప్రజలు ఉత్తరాల ఉద్యమం చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్,గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం వంటేరు ప్రతాపరెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి రంగాయిపల్లి గ్రామస్తులతో మాట్లాడుతూ ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమ నుండి విడుదల అయ్యే కాలుష్యం వల్ల గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి ఒక్కరూ ఉత్తరాల రూపంలో జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ కు రాసి పంపాలని కోరారు.కలెక్టర్ స్పందించి గ్రామస్తుల సమక్షంలో ప్రజాభిప్రాయ స్వీకరణ చేపట్టేంతవరకు ఉత్తరాలు రాస్తూనే ఉండాలని గ్రామ స్తులకు వంటేరు ప్రతాప్ రెడ్డి ఉత్తరాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, సర్పంచ్ నీలం సాయి కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు కర్ర నాగభూషణం ముదిరాజ్,



పూల అర్జున్,పంజా బిక్షపతి ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ శ్రీని వాస్, నాయకులు వెంకట్ గౌడ్,ఉప సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పంచమి రేణుక కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్య కర్తలు, యువకులు,మహిళలు పాల్గొన్నారు..

# ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గడువును పొడిగించాలి

**టీజేఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్**

**వాస్తవం : మందమర్రి :**



మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ జన సమితి (టీజేఎస్) విద్యార్థి విభాగం విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గడువును ప్రభుత్వం పొడిగించాలని కోరారు. రాష్ట్రంలోని అనేక మంది విద్యార్థులు ఇంకా అడ్మి షన్లు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు, సర్టిఫికెట్ల సమస్యలు, వివిధ కుటుంబ కారణాల చేత సమయానికి అడ్మిషన్లు పూర్తి చేసుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గడువును కనీసం మరో రెండు వారాల పాటు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం , ఇంటర్మీడియట్ విద్యా మండలిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతని ,ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే నిర్ణయం ప్రకటించాలని అన్నారు. విద్యార్థుల ప్రయోజనాల కొరకు విద్యార్థి జన సమితి ఎల్లప్పుడూ.. పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# కాసిపేట మండలంలో కార్డన్

**అనుమానస్పద వ్యక్తులపై నిఘా పెంచిన దేవపూర్ పోలీసులు**

**రేగులగూడలో ఆకస్మికంగా విస్తృత తనిఖీలు**

**వాస్తవం : కాసిపేట**

మంచిర్యాల జిల్లా,కాసిపేట మండలం, రేగులగూడ గ్రామంలో గత కొంతకాలంగా కొందరి వ్యక్తుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో సదరు గ్రామంలో అసంఘీక కార్యక్రమాలు జరుగుతున్నాయనే అనుమానంతో హుటాహుటీనా దేవపుర్ పోలీసులు కాసిపేట మండలం రేగులగూడ గ్రామంలో శుక్రవారం రోజు ఆకస్మిక కార్డెన్ సర్చ్ నిర్వహించారు. తదనంతరం దేవపూర్ ఎస్సై గంగారం మాట్లాడుతూ.. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ, విద్యా ఉపాధి పై దృష్టి సారించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలాగా తగు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో పలుచోట్ల సీసీ కెమెరాలతో నిఘా పెంచడం ద్వారా గ్రామ భద్రత మరింత బలోపేతం అవుతుందని చెప్పుకొచ్చారు. సీసీ కెమెరాల ఏర్పాటు కొరకై గ్రామస్తులతో పాటు గ్రామం విడిచి వివిధ ప్రాంతాలకు ఉద్యోగాల నిమిత్తమై వెళ్లిన ప్రవాస గ్రామస్తులు కూడా తమ వంతు సహాయాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, గ్రామంలో ఎవరైనా అనుమాన స్పదంగా కనిపించిన, లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన,వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్డెన్ సెర్చ్‌లో భాగంగా దేవపూర్ ఎస్.ఐ గంగారాం, పోలీసు సిబ్బంది, కోమటిచెను ఉప సర్పంచ్ అనంతరావు, గ్రామ పటేల్ సోనే రావు, గ్రామ పెద్దలు కొడాప కాంతా రావు, కుర్సెంగా జైవంత్‌రావు, గెడం వాసు, సిడం శర్మాజీ పాల్గొన్నారు.



# సెంట్రల్ యాప్‌తో ఎరువుల విక్రయాల్లో పారదర్శకత

**కాటారం రైతు వేదికలో అవగాహన సదస్సు**



**వాస్తవం-కాటారం:** కాటారం మండల రైతు వేదికలో సెంట్రల్ యాప్ ద్వారా ఎరువుల విక్రయ విధివిధానాలపై వీడియో కాన్ఫరెన్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాపురావు పాల్గొని ఎరువుల విక్రయాల్లో అమలు చేయా ల్సిన నూతన విధానాలు, సెంట్రల్ యాప్ వినియోగంపై అధికారులు, ఎరువుల డీల ర్లకు అవగాహన కల్పించారు.ప్రతి ఎరువుల విక్రయాన్ని సెంట్రల్ యాప్‌లో తప్పనిసరి గా నమోదు చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా విక్రయాలు నిర్వహించాలని సూచించారు. యాప్ వినియోగంతో ఎరువుల నిల్వలు, విక్రయాల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు కావడంతో అక్రమాలు, కృత్రిమ కొరతను నివారించవచ్చని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ మాట్లాడుతూ- సెం ట్రల్ యాప్ వినియోగ విధానం, విక్రయాల నమోదు ప్రక్రియపై డీలర్లకు వివరిం చారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనల మేరకు ఎరువుల పంపిణీ చేపట్టాలని సూచించారు.

# బడా సేట్ల కనుసైగల్లో మున్సిపాలిటీ వ్యవస్థ

**మురికి కాలువల మీద వెలసిన బడా వ్యాపార కేంద్రాలు**

**కాలువ సాంక్షన్ అయినా.. కట్టకుండా.. అడ్డుపడుతున్న లీడర్లు, వ్యాపారులు**

**వాస్తవం మందమర్రి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం, మున్సిపాలిటీలోని మార్కెట్ ఏరియాలో నిర్వహిస్తున్న వ్యాపార కేంద్రాలు గత కొంతకాలంగా మున్సిపాలిటీ కాలువలను ఆక్రమించుకొని దర్జాగా కాలువల పైననే నూతన కట్టడాలు నిర్మించుకుని, మూడు పువ్వులు – ఆరు కాయలుగా సడిసప్పుడు కాకుండా వ్యాపారం సాగిస్తున్నారు. ఈ సన్నివేశాన్ని మున్సిపాలిటీ అధికారులు మాత్రం చిత్రం సినిమా చూసినట్లు నిత్యం చూస్తూ.. సప్పుడు చేయట్లేదు, దీని మర్మం ఏమిటో ..వాళ్లకే తెలుసు . మున్సిపాలిటీ కాలువలను ఖతం పట్టించిన బడా వ్యాపారులకు, మున్సిపాలిటీ నుండి ఒక ఆఫర్ కూడా ఇస్తున్నట్లు వినికిడి, వ్యాపారులు చెల్లించే పన్నులో రాయితీ కూడా.. పెద్ద మొత్తంలో ఇస్తున్నట్టు పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మందమర్రి మున్సిపాలిటీ కమిషనర్‌గా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో.. మార్కెట్ ఏరియాలో మురికి కాలువలు ఆక్రమించిన వ్యాపారులకు నోటీసులు అందించి .అక్రమ నిర్మాణాలను తొలగించే ప్రయత్నం చేశారు. కానీ ..అప్పుడున్న గత పార్టీ లీడర్లు, బడా వ్యాపారులు మూకుమ్మడిగా కూల్చివేత కార్యక్రమాన్ని నిలిపివేయాలని కంకణం కట్టుకుని, పెద్ద ఎత్తున గొడవకు దిగి ,చివరికి ఆ ప్రభుత్వ అధికారి చేపట్టిన , బృహత్తర పట్టణాభివృద్ధి కార్యక్రమానికి ఆదిలోనే అడ్డు పుల్ల వేశారు. ఇది పట్టణ ప్రజలందరూ. . కల్లార విందుగా చూశారు. ఆ పార్టీకి ఫలితం కూడా అదేవిధంగా అందించమంటున్నారు పట్టణవాసులు. లీడర్లున్నది పట్టణ అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలి కానీ.. తమ స్వార్థం





కోసం , ఎవరి మెప్పు కోసమో.. అభివృద్ధికి అడ్డుపడేవాళ్లు చరిత్ర హీనులుగా మిగిలి పోవడం ఖాయం, అలాంటి లీడర్ కొందరికే దగ్గరై, ప్రజలందరికీ దూరమవుతాడనేది గత చరిత్ర చెప్పిన సత్యం. ఇప్పటికీ ..మందమర్రి మార్కెట్ ఏరియాలో నూతన కాలువల నిర్మాణానికి నిధులు సాంక్షన్ అయి ఉన్నాయి. కానీ.. నిర్మాణాలు చేయట్లేదు, ఈ కాలువల నిర్మాణం నిలిపివేయడం వల్ల, వర్షం నీరు రోడ్లమీద ప్రవహిస్తూ.. రోడ్డంతా రోత పుట్టిస్తుంది. దారి మొత్తం గుంతల నిండా.. నీళ్లు చేరిన చిత్రాలు గమనించట్లేదా.. వాహనాలు స్కిడ్ అయి, ఎందరో గాయాల పాలవుతున్నారనేది కనబడట్లేదా.. పట్టణ ప్రజలు ,కస్టమర్లు నడిచేదారులు ఏమైనా.. పర్వాలేదనే వింత భావన దేనికి సూచిక. వ్యాపారంలో పోటీపడాలి గాని ..విచిత్రంగా మురికి కాలువలను ఆక్రమించడంలో పోటీ పడుతున్నారేంటి? అసలు ఈ వ్యాపారుల టార్గెట్ ఏంటి?పట్టణ ప్రజలా.. కస్టమర్లా.. లేదా మున్సిపాలిటీ వ్యవస్థా.. అంటూ.. పట్టణ ప్రజలందరూ బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుట్టినప్పుడు, కొందరు కొన్ని కోల్పోవలసి వస్తుంది. స్వచ్ఛందంగా ముందుకొచ్చి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావలసిన సమయం ఆసన్నమైంది.అందరికీ న్యాయం చేయాలంటే కుదరదు, అలా ఎవరికి నష్టం కాకుండా..చూడాలంటే అభివృద్ధికి ఆస్కారమే ఉండదు. భగవంతుడు కూడా అందర్నీ తృప్తి పరచలేడు. ఇప్పటికైనా .. పట్టణ వ్యాపారులు అన్ని పార్టీల లీడర్లు పెద్ద మనసు చేసుకొని, పట్టణ అభివృద్ధికి పాల్పడాలంటున్నారు పట్టణ విద్యావేత్తలు, మేధావులు, పలు రాజకీయ పార్టీల నాయకులు ,కుల సంఘాల నేతలు. లేని పక్షంలో పట్టణ ప్రజల మదిలో వ్యాపార కేంద్రాలు, మున్సిపాలిటీ వ్యవస్థ, పట్టణ లీడర్లు, పట్టణ అభివృద్ధికి ప్రధాన బంధకాలుగా మారారంటూ.. బదనాం పాలు కావడం తథ్యం.

# పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**వాస్తవం : గోదావరిఖని, జులై,31**

గోదావరిఖని, జీడీకే,11 ఇంక్లైన్ గనిపై శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పి. మల్లికార్జున్ పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పదవీ విరమణ పొందిన పి. మల్లికార్జున్‌ని, వారి సతీమణిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మల్లికార్జున్ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించిన కాలంలో కార్మికుల సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా ప్రజాసేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అంతకు ముందు గనిపై ఉన్న మైసమ్మ తల్లికి ఎమ్మెల్యే మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి కార్మికులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగులో మొక్కల పంపిణీ



**వాస్తవం: మోత్కూర్**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాలడుగు గ్రామంలో గ్రామ సర్పంచ్ అంతటి భగవంతు ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని రామాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి. ర్. ఏ. ఈ .శివకుమార్,గ్రామ కార్యదర్శి వంగూరు. నరేష్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గుదే. మధుసూదన్ యాదవ్, గ్రామ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాలెగూడలో ఏర్పడిన సహజ సిద్ధ జలపాతం

**ప్రకృతి అందాలకు పుట్టినిల్లు గట్రావుపల్లి గోండుగూడ**

**పరవళ్ళు తొక్కుతున్న ప్రకృతిని వీక్షించడానికి వస్తున్న పర్యాటకులు**

**వాస్తవం : కాసిపేట**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం గట్రావుపల్లి గ్రామపంచాయతీలో ఉన్న సాలెగూడా గ్రామం ప్రకృతి అందాలకు పుట్టినిల్లుగా నెలకొంది. రాష్ట్రంలో గత మూడు రోజులుగా పడుతున్న వర్షాల వలన కొండ చర్యల నుంచి జాలువారిన వర్షపు నీరు సాలగూడ కొండల మధ్య సహజ సిద్ధ జలపాతాన్ని ఏర్పరిచి అందరి దృష్టిని ఆకర్షించింది. పరవళ్ళు తొక్కుతున్న ఆ జలపాతాన్ని చూడటానికి చుట్టు పక్కల జనాలు పందోపండాలుగా వచ్చి ప్రకృతి యొక్క అద్భుతమైన అందాలను చూసి ఆహ్లాదంలో మునిగిపోతున్నారు,





ఇక్కడికి వచ్చిన పర్యాటకులు ముందుగా జలపాతంలో స్నానాలు చేసి పూజలు నిర్వహించి అక్కడ ఉన్న అడవిలోనే వనభోజనాలు చేయడం జరుగుతుంది. అక్కడికి వచ్చిన పర్యాటకులు మాట్లాడుతూ.. ఈ విధంగా సహజ సిద్ధంగా ఏర్పడిన అద్భుతమైన ప్రకృతి అందాలని చూస్తుంటే మనసుకు చాలా సంతోషంగా ఉందని ఇలాంటి అద్భుతమైన ప్రకృతిలో సమయం గడపడం వన భోజనాలు చేయడం మనసుకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని చెప్పుకొస్తున్నారు.

# ఘనంగా పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు



**వాస్తవం : :మోత్కూర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు బి .యాది రెడ్డి అధ్యక్షతన గురువారం మోత్కూరులో జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అవిశెట్టి అవిలిమల్లు, మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే డిజిటల్ హెల్త్ కార్డులు నేరుగా కార్పొరేట్ దవాఖానలలో చేరి వైద్యం చేయించుకునే వీలు కల్పించాలని మధ్యలో వెల్నెస్ సెంటర్ల ప్రమేయం ఉండకూడదని ప్రభుత్వాన్ని కోరారు. అధ్యక్షులు బి. యాది రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే డిజిటల్ హెల్త్ కార్డులు పూర్తిగా సద్వినియోగం అయ్యేటట్టు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేటట్టు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని కార్పొరేట్ ఆసుపత్రులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న కరువు భత్యం బకాయిలు త్వరగా ప్రకటించాలన్నారు. అనంతరం ఆర్. రాఘవులు,చేపూరి బిక్షం, తోగటిమనోహరాచారి , జి. బుచ్చమ్మ, గంధం భారతమ్మ, ఎండీ మునీరుద్దీన్, కలిమెల నర్సయ్య, తాడిశెట్టి శార్వాణి, అనంత పద్మనాభంలను శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేయించి వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ. అవిలిమల్లు , ఉపాధ్యక్షులు ,తోగిటి. మనోహరాచారి , ఆర్గనైజింగ్ కార్యదర్శి బైరెడ్డి. రామ్ రెడ్డి , సంయుక్త కార్యదర్శి పరకాల .నరసయ్య , ప్రచార కార్యదర్శి భయ్యని వెంకటేశ్వర్లు , జిల్లా ప్రతినిధి సురోజు. భాస్కరాచారి , యూనిట్ కార్యదర్శి ఏ వల్లభాయ్, కోశాధికారి వి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత పథకాల అమలులో ప్రభుత్వం కాలయాపన

**నేతన్న భరోసా, నేతన్న పొదుపు బకాయి నిధులను వెంటనే విడుదల చెయ్యాలి**

**చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు**

**వాస్తవం : మోత్కూర్**

ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా, నేతన్న పొదుపు పథకాలకు సంబందించిన నిధులను విడుదల చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వెంటనే విధులను విడుదల చేసి చేనేత కార్మికుల ఖాతాల్లో జమ చెయ్యాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు. వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో చేనేత కార్మికులతో కలసి ఆయన మాట్లాడుతూ....గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేతన్న పొదుపు పథకం ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్నప్పటికి, అమలులో జాప్యం చేస్తుందని, చేనేతకార్మికులకు వచ్చిన వేతనంలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కార్మి కులు పొదుపు ఖాతా ఆర్ .డి వన్ బ్యాంకు ఖాతల్లో జమ చేస్తున్నప్పటికి, ప్రభుత్వం జమ చేయవలసిన ఆర్. డి ,టూ నిధులను సంవత్సర కాలంగా బ్యాం కు ఖాతల్లో జమచేయకుండా కాల యాపన చేస్తుందని పేర్కొన్నారు.చేనేత కార్మికులకు నేతన్న భరోసా క్రింద, ప్రతినెల నేత కార్మికునికి నెలకు రూ 2000లు అనుబంధ కార్మికునికి వెయ్యి చొప్పున వారి ఖాతాల్లో జమచేస్తామని ప్రకటించి, ఏడాదికి నాలుగు విడతల్లో అమలు చేస్తామని, ఇప్పటి వరకు కేవలం ఒక్క విడత డబ్బులు నేతకార్మి కునికి రూ 4500/లు అనుబంధ కార్మి కునికి రూ 1500 లు మాత్రమే కార్మి కుల ఖాతల్లో జమ చేసి చేతులు దులుపు కుందని విమర్శించారు. ప్రభుత్వం వెం టనే నేతన్న భరోసా, నేతన్న పొదుపులకు సంబంధించిన బకాయి నిధులను విడుదలచేసి కార్మికులు ఖాతల్లో జమ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ, చింతకింది సోమరాజు పాల్గొన్నారు.




## తలసేమియా, సికిల్ సెల్ బాధితులకు

# పెన్షన్ అమలు హర్షణీయం

**ఇవి శ్రీనివాసరావు**



**వాస్తవం,హనుమకొండ, జూలై 31:** తలసేమియా, సికిల్ సెల్ బాధితుల సంక్షేమం కోసం పెన్షన్ 2018లో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయినప్పటికీ ఇంతకాలం అమలుకు నోచుకోని పెన్షన్‌ను, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించడం ఎంతో హర్షణీ యమని ఐఆర్‌సీఎస్ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో, రాష్ట్ర మంత్రి ధన సరి అనసూయ (సీతక్క) ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్ సెల్ బాధితుల సమస్యల ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. నిరంతర వైద్య చికిత్సలు, రక్త మార్పిడి, మందులు, ఇతర ఆరోగ్య అవసరాల కోసం అధిక ఖర్చులు భరిస్తున్న తలసేమియా, సికిల్ సెల్ బాధితులకు, వారి కుటుంబాలకు ఈ పెన్షన్ ఎంతో ఆర్థిక భరోసా, చేయూతనిస్తుందని ఇ.వి. తెలిపారు.

వాస్తవం



## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

# సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిదాయకం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మధు మహేష్ జన్మదిన సందర్భంగా .. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి చే విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ**

**వాస్తవం : వేములవాడ**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మధు మహేష్ తన 56వ పుట్టినరోజు సందర్భంగా వేములవాడ మండలంలోని చెక్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య, రూరల్ మండల విద్యాధికారి కిషన్ ల చేతుల మీదుగా శుక్రవారం 90 మందికి ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ మీ ఆశయం గొప్పది. చిన్నదైనా పెద్ద దైనా మీరు చేసే అన్నదాన సేవా కార్యక్రమాలకు దాతలు అందించే స్ఫూర్తి గొప్పదని, అంతేకాకుండా మీరు ప్రభుత్వ పాఠశాలను ఎన్నుకొని పాఠశాల విద్యార్థులకు వారికి ఉపయోగపడే సామాగ్రి అందించాలన్న మీ ఆశయం గొప్పదని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఒక గోల్ నిర్ణయించుకొని దాని ప్రకారంగా కష్టపడి చదివితే వారు విజయం సాధిస్తారని అన్నారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ దాతల సహకారంతో మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు కాకుండా నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వైద్యఖర్చులకు పేదింటి అమ్మాయి వివాహానికి, దహన సంస్కారాలకు విద్యాభ్యాసానికి గాను ఇప్పటి వరకు దాదాపు 86 మందికి రూ.10,4,428 లు అందించడం జరిగిందని ఇంత గొప్ప కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలకు ఈసందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మధు మహేష్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్,





పాఠశాల సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రఫీక్, వొడ్యాల వేణు, పసుల శ్రీధర్, పొలాస రాజేందర్, మధు కవిత, తదితరులు పాల్గొన్నారు.

## బద్దెనపల్లి ఐటిడిఆర్ ద్వారా జపాన్ ఉద్యోగాలకు కొత్త అవకాశం

**తెలంగాణ యువతకు అంతర్జాతీయ అవకాశాల దిశగా మరో కీలక ముందడుగు**



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి ఐ టి డి ఆర్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను జపాన్ ప్రతినిధులు సందర్శించారు. జపాన్‌లో నైపుణ్యమైన భారతీయ ప్రొఫెషనల్ డ్రైవర్లకు ఉపాధి కల్పించే లక్ష్యంతో హనా విస్టా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు సైట్ విజిట్ చేశారు. సంస్థ సీఈఓ సయూరి మత్సునో తెలంగాణ ఐఏఎస్ అధికారి హరి ప్రసాద్ ఆదేశాల మేరకు శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. డ్రైవింగ్ శిక్షణ విధానం, మౌలిక సదుపాయాలు, ఆధునిక శిక్షణ పరికరాలు, నిర్వహణ ప్రమాణాలు, మొత్తం శిక్షణ వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన బృందం. భారతీయ ప్రొఫెషనల్ డ్రైవర్లకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు కల్పించే అంశంపై పరస్పర సహకారం, దీర్ఘకాలిక భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. ఈ భాగస్వామ్యం అమల్లోకి వస్తే తెలంగాణ యువతకు జపాన్‌లో మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. పర్యవేక్షణలో జిల్లా రవాణా శాఖ అధికారి దేవునూరి శ్రీనివాస్, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, ఐటీడీఆర్ ప్రిన్సిపాల్ దొరయ్ మురుగన్ పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ వన్‌లో వరద ప్రాంతాలను సందర్శించిన జి.ఎం

**2ఏ ఇంక్లైన్ అండర్ బ్రిడ్జి కాలువ ఆధునీకరణ చేస్తాం జి.ఎం. లలిత్ కుమార్**

**వాస్తవం, గోదావరిఖని, జులై,31**

సింగరేణి రామగుండం వన్ ఏరియాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో స్థానిక ఉదయ్ నగర్, 2ఏ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతాలను శుక్రవారం ఆర్జీ వన్ జి.ఎం.లలిత్ కుమార్, సివిల్ డి.జి.ఎం వరప్రసాద్, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ తో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో కలిసి సందర్శించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను పేర్కొన్నారు. 2ఏ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న ప్రధాన కాలువలో వరద ప్రవాహాన్ని మరియు క్వార్టర్ల లో మురికి నీరు, వరద నీరు బయటకు వెళ్ళక నివాసాల్లో ఉండడం వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నాయని ఏఐటియుసి చేసిన విజ్ఞప్తి మేరకు జి.ఎంతో సహా అధికారులు పరిశీలించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జి.ఎం. లలిత్ కుమార్ మాట్లాడుతూ 2ఏ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న ప్రధాన కాలువను ఆధునీకరణ పనులు చేపడతామని, కంపెనీ క్వార్టర్లలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలిపారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ ఆర్జీ వన్ పరిధిలోని క్వార్టర్ల డ్రైనేజీ వ్యవస్థ గత 30 సంవత్సరాల క్రితం నిర్మించబడిందని, పందికొక్కులు



తోడడంతో పైపులు పూర్తిగా పగిలి మురికి బయటకు వస్తుందని, దీనివల్ల దుర్వాసనతో కార్మిక కుటుంబాలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. తక్షణమే సింగరేణి యాజమాన్యం 2ఏ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న ప్రధాన కాలువ నిర్మాణంతో పాటు సెక్టార్-1, సెక్టార్-2 క్వార్టర్లలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి, కార్మిక కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సృజన హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ



**వాస్తవం : సిరిసిల్ల**

జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించేందుకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్ సిరిసిల్ల పట్టణంలోని సృజన హాస్పిటల్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ, ఐపీ విభాగాలు, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ప్రయోగశాల, ఫార్మసీ, అత్యవసర వైద్య సేవలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగుల రికార్డుల నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులు, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ చర్యలు, అవసరమైన మందులు, పరికరాల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ....ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం మరియు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోగులకు నాణ్యమైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని, అవసరం లేని వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు చేయకుండా వైద్య నైతిక విలువలను పాటించాలని ఆదేశించారు. అలాగే సాధ్యమైనంత వరకు సాధారణ ప్రస వాలను ప్రోత్సహించాలని, గర్భిణులు మరియు నవజాత శిశువులకు ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించాలని, ఆసుపత్రిలో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని చట్టబద్ధ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.

# పెట్టుబడులకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ

**సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జులై 31:**

హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడే తెలంగాణ తమ లక్ష్యమని పేర్కొన్నారు. శుక్రవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సీఐఐ నార్తర్న్ రీజినల్ కౌన్సిల్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు రామకృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. పెట్టుబడులకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి అని పిలుపునిచ్చారు. 2047 నాటికి తెలంగాణ రైజింగ్ చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని వ్యాఖ్యానించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతానికి పెంచడమే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. 2037 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మారుస్తామని చెప్పుకొచ్చారు. పాలసీ పెరాలసిస్ తెలంగాణలో లేదని అభిప్రాయపడ్డారు. మంచి విధానాలు ఏ పార్టీవైనా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ -- మచిలీపట్నం 12 లేన్ల రహదారిగా విస్తరిస్తున్నట్లు వివరించారు. తయారీ, సేవలు, వ్యవసాయ రంగాల్లో భారీ పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణకు మూడు బుల్లెట్ రైళ్లు రానున్నాయని సీఎం వివరించారు. ఏఐ సునామీకి తగ్గట్లుగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో ఉద్యోగ నైపుణ్యాలను పెంచుతున్నామని చెప్పుకొచ్చారు. ఏటీసీల్లో చదివిన వారికి వందశాతం ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అమెజాన్, అదానీ సంస్థలు భారీ



పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్లు వివరించారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది ఆడెపు వేణు**

**వాస్తవం: సిరిసిల్ల:** చట్టాలపై అవగాహన ఉండటం వల్ల వ్యక్తులు తమ హక్కులను పరి రక్షించుకోవడంతో పాటు విధుల ను సక్రమంగా నిర్వర్తించగలరని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదిఆడెపు వేణు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల, మండేపల్లి మహా త్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయా ల్లో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి బి పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి పి లక్ష్మణాచారి సమన్వయంతో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆడపు వేణు మాట్లాడుతూ... ప్రతి పౌరుడు దేశ చట్టాలను తెలుసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే సమాజంలో శాంతి, సామరస్యం, న్యాయం నెలకొల్పడంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా అర్హులైన పేదలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిం చబడుతుందని వివరించారు. న్యాయ సహాయం అవసరమైన వారు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యాలయాన్ని సంప్రదించి ఉచిత న్యాయ సేవలను పొందవచ్చని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్ మల్లేశ్ యాదవ్, న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, బూర మధుసూదన్, గురుకులాల ప్రధానో పాధ్యాయులు విష్ణు, సుజాత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## కోటపెల్లి మండలం జనగామ గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం

**వాస్తవం : చెన్నూర్ ఆర్ సి**

గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామ సర్పంచ్ మరిశెట్టి పద్మ తిరుపతి రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి గ్రామానికి బోర్‌వెల్‌ను మంజూరు చేయించారు. అలాగే ఎస్టీ కాలనీలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌కు మోటారును అధికారులు ఈరోజు విజయవంతంగా బిగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి మోటారును ప్రారంభించారు. దీంతో ఎస్టీ కాలనీ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తలండి ముత్తయ్య వార్డు సభ్యులు పరిశావేన రాజన్న తలండి మహేష్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Cell No - 8074124190 Editor : MANASANI KRISHNA REDDY

# డాకూరి జోగినాథ్ సేవలు చిరస్మరణీయం

## కాంగ్రెస్ నాయకులు



**వాస్తవం : అందోల్**

డాకూరి జోగినాథ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పట్టణ కాంగ్రెస్ నాయకులు కొనియాడారు.జోగిపేట పట్టణ మాజీ సర్పంచ్ స్వర్గీయ డాకూరి జోగినాథ్ 7వ వర్ధంతి సందర్భం గా జోగిపేట పట్టణకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన వర్ధంతిని జరుపుకున్నారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జోగిపేట పట్టణానికి ఆయన ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. అభివృద్ధి కార్యక్రమాలలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు, పార్కులు,విద్యుత్ స్తంభాలు, లైట్స్,గాంధీ కాం ప్లెక్స్, లాంటివివిధ రకాల పనులు పట్టణ అభివృద్ధి ధ్యేయం గా ముందుకు సాగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకర మనీఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మర్చిపోలేని వాణి వారు భౌతికంగా మన వద్ద లేకున్నా ఆయన ఆశయాలను ఆకాంక్షలను కొనసాగించాలని, వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన జోగిపేట పట్టణానికి చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ గడ్డి అరుణ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ డాకూరి శంకర్, తుపాకుల సునీల్ కుమార్, కోఆప్షన్ సభ్యులు జశాంత్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉలువల రాజు బ్యాగరీ అనిల్,సైలాన్, డాకూరి శ్రీనివాస్, కొత్త శీను,శ్రీశైలం, గుర్రపు కృష్ణ, తుడుము మురళి, కుమ్మరి భాస్కర్, యాదగిరి,శ్రీనివాస్, నందు,చిన్న, భూమయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు.... పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**వాస్తవం : హుస్నాబాద్**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ప్రజా సేవకుడు గా పేరొందిన నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బీఆర్ఎస్ కు తీరని లోటని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు చేసిన సేవలను కొనియాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో నీతి నిజాయితీగా రాజకీయాలలో పేరు తెచ్చుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేశారని కొనియాడారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన పెద్ది సుదర్శన్ రెడ్డి అంచలంచలుగా ఎదిగారన్నారు. 2021లో జడ్పీటీసీగా గెలిచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో వరంగల్ జిల్లాలో కీలక పాత్ర పోషించి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించారని చెప్పారు.ఉద్యమ సమయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కూడా భయపడకుండా పాల్గొన్న ఘనత సుదర్శన్ రెడ్డిది అని తెలియజేశారు. కెసిఆర్ కుడి భుజంగా నిలిచి చివరి శ్వాస వరకు నడిచారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేశారని పేర్కొన్నారు.వారి మరణం నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అని తెలియజేస్తూ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. నివాళులు అర్పించిన వారిలో నియోజకవర్గ నాయకులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ నాయకులు బీలు నాయక్, పెండెల ఐలయ్య, చిత్తారి శ్రీనివాస్, యాస శ్రీనివాస్, ఐలేని గాల్ రెడ్డి, పాక శ్రీనివాస్, ఈరుగు రమేష్, మార్క శ్రీనివాస్, సత్యం నాయక్, సాయిలు పాల్గొన్నారు.

### భూగర్భజలాలను పరిరక్షించాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి



**వాస్తవం : రుద్రంగి**

ఎల్ నినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, భూగర్భ జలాలను పరిరక్షించాలని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి సూచించారు.రైతు వేదిక భవనంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చెలుకల తిరుపతి మాట్లాడుతూ...జలసిరి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నిర్మించిన మ్యాజిక్ సోక్ పిట్ కమ్యూనిటీ సోక్ కార్యక్రమం ద్వారా మురుగు నీటి నిర్వహణ మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు ఎంతో తోడ్పాటుందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామపంచాయతీ కార్యాలయాల్లో,ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు,బోర్ వెల్ ఇంఛార్జీలు నిర్మించుకోవాలని ఆ సూచించారు.ఈ సమావేశంలో మండలంలోని సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు, తహసీల్దార్. వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### వన మహోత్సవంలో భాగంగా మొక్కల పంపిణీ.



**వాస్తవం : రాజేంద్రనగర్**

వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం శంషాబాద్ చౌదరిగూడ గ్రామంలో సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ప్రతి కుటుంబం వారికి ఉన్న ఖాళీ స్థలాల్లో తప్పకుండా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేయాలని వారు గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిళ్ళ సబిత,సుజాత,రాజు,మోహన్ రావు,గ్రామస్తులు సుధాకర్, మల్లేష్ పాల్గొన్నారు.

# సెర్ఫ్,ఆర్ డి పనులను వేగవంతం చేయాలి

### నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి: డిఆర్డిఓ బాలకృష్ణ

### కాటారం డివిజన్ అధికారులతో సమీక్షా సమావేశం



**వాస్తవం : కాటారం**

సెర్ప్ (గ్రామీణాభివృద్ధి) శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణీత గడువులో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) శ్రీ బాలకృష్ణ అధికారులను ఆదేశించారు. కాటారం డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ఏపీఎంలు, సీసీలతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– వెదురు సాగు చేస్తున్న రైతులను వెంటనే గుర్తించి రెండు రోజుల్లోపు వర్క్ ఎస్టిమేషన్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. జలసిరి పథకం కింద ఫార్మ్ పాండ్ల కోసం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పనులు ఆలస్యం కాకుండా వెంటనే ఎస్టిమేషన్లు రూపొందించి అమలు ప్రారంభించాలని సూచించారు.స్వయం సహాయక సంఘాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొంటూ,ఇప్పటివరకు ఏ సంఘంలోనూ సభ్యత్వం లేని మహిళలను గుర్తించి సంఘాల్లో చేర్చాలని తెలిపారు. సంఘ సభ్యులందరికీ ఈ–కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు బ్యాంకులు, స్త్రీనిధి, మండల సమాఖ్య ద్వారా అందించిన రుణాల రికవరీని 100 శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లక్ష్యాల సాధనలో అలసత్వానికి తావు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సమావేశంలో డీపీఎంలు, డీఆర్పీలు, స్త్రీనిధి ఆర్ఎం, మేనేజర్, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

# వృద్ధురాలి అదృశ్యం

**పటాన్చెరు, జూలై 31(వాస్తవం):**



ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వృద్ధురాలు తిరిగిరాని ఘటన పటాన్చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పటా న్చెరు సీఐ.రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం పటాన్చెరు పట్టణానికి చెందిన పెద్ద బోయిన శివమ్మ(82) ఉదయం ఇంట్లోనుండి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. వృద్ధురాలి కుమారుడు పెద్దబోయిన రాజు చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికిన ఫలితం లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పటాన్చెరు పోలీసులు వృద్ధురాలి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు, వృద్ధురాలి ఆచూకీ తెలిస్తే పటాన్చెరు పోలీసులకు సంప్రదించాలని సి.ఐ రవీందర్ కోరారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# సుప్రీంకోర్టుకు గౌరవెల్లి ప్రాజెక్ట్ భూ నిర్వాసితులు

**పూర్తి పరిహారాలు ఇచ్చి ఆదుకోవాలని మొర**

**లేనిచో న్యాయపరమైన పోరాటానికైనా సిద్ధమని వెల్లడి**

**వాస్తవం : హుస్నాబాద్**

గౌరవెల్లి రిజర్వాయర్‌లో ముంపుకు గురై గుడాటిపల్లిలో భూములు,ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు భూనిర్వాసిత బాధితులలో ఒకరైన బద్దం శంకర్ రెడ్డి తెలిపారు.ఈ నెల 29 న సుప్రీంకోర్టు,ప్రభుత్వానికి అనుకూలంగా ఓఎం ఆఫీస్ మెమొరాండం రద్దు చేసిన సందర్భంగా కేసును పునః సమీక్షించాలని కేసు వేయనున్నట్లు తెలిపారు.తమకు రావాల్సిన 30 ఎకరాల భూముల పరిహారం, అందులో ఉన్న బావులు,కట్టడాలకు పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజిలు, అందరికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కింద రూ. 5 లక్షలు ఇవ్వకుండా తాత్సారం చేస్తు న్నందున తీర్పును హోల్డ్‌లో పెట్టాలని కోరనున్నట్లు వెల్లడించారు.సుప్రీం కోర్టు న్యాయవాదులు, పర్యావరణ వేత్తల సలహాలు తీసుకొని తీర్పు కాపీ వచ్చిన తర్వాత దానిని అధ్య యనం చేసి ఆర్టికల్ 137 ప్రకారం రివ్యూ పిటిషన్ ( క్యూరే షన్ పిటిషన్ ) వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం పరిహారాలు ఇవ్వకుండా ఎన్నో ఇబ్బందులు పెట్టిందని,ఈ ప్రభుత్వం లోనైనా న్యాయం జరుగుతుందనుకుంటే అలాంటి పరిస్థితులు కనబడడం లేదు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం మొండిగా వ్యవహరించకుండా నిర్వాసితులతో చర్చ లు జరిపి అన్ని ప్రాజెక్టుల నిర్వాసితులకు ఇచ్చిన విధంగా న్యాయమైన



పరిహారం ఇచ్చి ప్రాజెక్టు పూర్తి చేయాలని డి మాండ్ చేశారు.లేదంటే న్యాయపరమైన పోరాటమే శరణ్య మని నిర్వాసితుల తరఫున బద్ధం శంకర్ రెడ్డి తెలిపారు.

# శ్రీ దత్తాత్రేయ ఆలయ నిర్మాణానికి విరాళం



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులో మహారాజా ఫంక్షన్ హాల్ వద్ద నిర్మిస్తున్న శ్రీ సంతాన గణపతి శ్రీ దత్తాత్రేయుడు శ్రీ సరస్వతి దేవి కార్తవీర్యార్జునుడు సాయిబాబా ఆలయాల నిర్మాణానికి మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మధు మహేష్ తన పుట్టినరోజు సందర్భంగా రూ. 25,001లు దేవాలయ ఫౌండర్ ఈశ్వరగారి నరహరి శర్మకి శుక్రవారం అందజేసినట్లు మధు తెలియజేశారు.

# సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవాలందించడం అభినందనీయం

## ఉద్యోగ విరమణ పొందుతున్న అదనపు ఎస్పీచంద్రయ్యకి ఘన సన్మానం

**వాస్తవం: సిరిసిల్ల**

జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు,సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ముఖ్య అతిథిగా హాజరై అదనపు ఎస్పీ చంద్రయ్య గారిని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ శాఖలో అదనపు ఎస్పీ చంద్రయ్య ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సేవలందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని ఎస్పీ అన్నారు. పదవీ విరమణ



అనంతరం కూడా ఆరోగ్యంగా,ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సహచర అధికారులు, పోలీస్ సిబ్బంది చంద్రయ్యతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను ప్రశంసించారు.అనంతరం పుష్పగుచ్ఛాలుఅందించి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు, సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు,ఏ.ఓ, కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో అభివృద్ధికి కార్మికులే వెన్నెముక

## ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ సెక్రటరీ కొమురయ్య



**వాస్తవం : హుస్నాబాద్**

ఆర్టీసీ డిపో అభివృద్ధికి కార్మికులే వెన్నెముక అని ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరీ కొమురయ్య అన్నారు. హుస్నాబాద్ డిపో లో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసి హుస్నాబాద్ డిపో కమిటీని ఎన్నుకొని మేనేజర్‌కు పరిచయం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... డిపో అభివృద్ధి చెందడానికి డిపో కార్మికులది ఎంతో ముఖ్య పాత్ర ఉంటుందని,డ్రైవర్లు,కండక్టర్లు, మెకానికులు,సిబ్బంది లేకపోతే డిపో నడవడం అసంభవమన్నారు. కార్మికుల సమయపాలన, అంకితభావమే ఆర్టీసీ సంస్థకు, డిపోలకు ప్రధాన ఆదాయ వనరు అని పేర్కొన్నారు.కాబట్టి డిపో మేనేజర్ కార్మికులకు తోడ్పాటు అందించి డిపో అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. అలాగే ముందు జరగబోయే యూనియన్ ఎలక్షన్స్‌లో ఎంప్లాయిస్ యూనియన్ ని గెలిపించి కార్మికుల చిరకాల వాంచ అయిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియలో ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్య పాత్ర వహించాలని చెప్పారు. 2021 పే స్కేల్ అరియర్స్ ని ఇప్పించడానికి ఎంప్లాయిస్ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేసారు.అనంతరం హుస్నాబాద్ ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటీని పరిచయం చేస్తూ అధ్యక్ష, కార్యదర్శులుగా సంజీవ చారీ,రాజు,చైర్మన్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ కుమారస్వామి,కోశాధికారి శ్రీనివాస్, మహిళా అధ్యక్ష కార్యదర్శులుగా వనజ,సరిత,రీజినల్ సభ్యులుగా రాజయ్య,శ్రీశైలం,వనిత గార్లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# గొప్ప ప్రజా నాయకుడిని కోల్పోయాం

**పెద్ది మరణం తెలంగాణ ఉద్యమానికి తీరని లోటు**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**వాస్తవం : హుస్నాబాద్**

నర్సంపేట మాజీశాసనసభ్యుడు,ఉమ్మడి వరంగల్ జిల్లా బీ ఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ అన్నారు.వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ప్రకటన విడుదల చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన ధీశాలి నాయకుడని,ఉద్యమ స్ఫూర్తిని గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని పేర్కొన్నా రు.ప్రజల కోసం, తెలంగాణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగానిలిచిపోతాయని,అనారోగ్యంతో మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, తనతో ఉన్న సుదీర్ఘ రా జకీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్రను ఎన్నటికీ మరువలేమని అన్నారు.ప్రజా జీవితంలో నిబద్ధత, నిరాడంబరత, ఉద్యమ పట్ల అంకితభావంతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.పెద్ది సు



దర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థి స్తూ,వారి కుటుంబ సభ్యులకు,అభిమానులకు,అనుచరులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలను కొన సాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని వొడితల సతీష్ కుమార్ అన్నారు.

# తల్లి,కుమారుడి మిస్సింగ్

**పటాన్చెరు,జూలై 31 (వాస్తవం):** ఇంట్లో నుండి బయటకు వెళ్లినా తల్లి,కుమారుడు మిస్సింగ్ అయిన ఘటన పటాన్చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇస్నాపూర్‌లో





జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సింహాద్రి అతని భార్య ధనలక్ష్మి కుమారుడు తనిష్ టో తో కలిసి ఇస్నాపూర్‌లో నివసిస్తున్నారు, శుక్రవారం మధ్యాహ్నం తన భార్య ధనలక్ష్మి కుమారుడితో కలిసి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల, బంధువుల దగ్గర గాలించిన ఫలితం లేకపోవడంతో పటాన్చెరు పోలీసులకు ఫిర్యాదు చేశారు,కేసు నమో దు చేసుకున్న పటాన్చెరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నరు, మహిళ ఆచూకీ తెలిస్తే పటాన్చెరు పోలీసులకు సంప్రదించాలని పటాన్చెరు సీఐ రవీందర్ కోరారు.

JSS
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# సమర్థ దర్యాప్తులో జిల్లా పోలీసులు భేష్

**ఆరు నెలల కాలంలో 44 కేసులలో**

**66 మంది నిందుతులకు జైలు శిక్షలు**

**5 హత్య కేసులలో 19 మందికి యావజ్జీవ కారాగార శిక్షలు**

**నిందితుల శిక్షలకు కృషి చేసిన వారికి అభినందనలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల సేకరణ, వేగవంతమైన విచారణతో నిందితులకు శిక్షలు పడేలా జిల్లా పోలీసులు విశేష ఫలితాలు సాధిస్తున్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పలు కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన అధికారులకు,సిబ్బందిని అభినందించి ప్రశంస పత్రాలు,ప్రోత్సాహకాలు అందజేశారు.గడిచిన ఏడు నెలల్లో 5 హత్య కేసుల్లో 19 మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షలు, 3 కేసుల్లో నిందితులకు 20 సంవత్సరాల జైలు శిక్ష,02 కేసుల్లో నిందితులకు10 సంవత్సరాల జైలు శిక్ష, 7 కేసుల్లో నిందితులకు 3 నుండి 5 సంవత్సరాల జైలు శిక్ష,17 కేసుల్లో నిందితులకు1 నుండి 3 సంవత్సరాల జైలు శిక్ష,10 కేసుల్లో నిందితులకు ఒక సంవత్సరం లోపు జైలు శిక్ష,మొత్తంగా గత ఆరు నెలల కాలంలో 44 కేసుల్లో 66 మంది నిందితులకు జైలు శిక్షలు విధించబడగా, అందులో 5 హత్య కేసుల్లో 19 మంది నిందితులకు జీవిత ఖైదు విధించడం విశేషమని ఎస్పీ తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...నిందితులకు శిక్షలు పడటంలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర అత్యంత కీలకమని,పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పరస్పర సమన్వయంతో పని చేస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేలా కృషి చేయాలని సూచించారు.గడచిన ఆరు నెలల కాలంలో పలు క్రిమినల్ కేసుల్లో నిందితులకు కోర్టులు శిక్షలు విధించయని,ముఖ్యంగా హత్య, పోక్సో, హత్యాయత్నం, దోపిడీ, చోరీ తదితర కేసుల్లో పకడ్బందీగా త్వరగతిన దర్యాప్తు నిర్వహించి, సాక్ష్యాలను కోర్టులో సమర్పించడం వల్ల శిక్షల శాతం పెరిగాయని, ఇదే ఉత్సహంతో ప్రతిఒక్కరు పని చేయాలని సూచించారు. పోలీసు అధికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి కేసును బాధ్యతాయుతంగా విచారించాలని,ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం దర్యాప్తులో అత్యంత కీలకమైందని,ప్రతి కేసులో శాస్త్రీయ ఆధారాలను తప్పనిసరిగా సేకరించి కోర్టులో సమర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,కోర్టు మానిటరింగ్ ఎస్.ఐలు రవీంద్రనాయుడు,శ్రావణ్ యాదవ్,కోర్టు కానిస్టేబుళ్లు,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## సర్పంచ్ కళ్యాణి కృష్ణ




**వాస్తవం : మద్దూరు**

ప్రతి పౌరుడూ భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ పిలుపునిచ్చారు. అయినాపూర్ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..లింగ,జాతి,కుల, మత విభేదాలు లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ సామాజిక న్యాయం,సమానత్వం,స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలను అనుభవించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని అన్నారు. గ్రామంలో ప్రజలందరూ ఎలాంటి విభేదాలు లేకుండా సోదర భావంతో మెలగాలని ఆమె కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూనే,బాధ్యతగల పౌరులుగా నడుచుకోవాలని సూచించారు.ఈ పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజు, జీపీఓ నవీన్, పోలీస్ శాఖ ప్రతినిధి రాజయ్య, కవి-గాయకులు పిన్నింటి రత్నంతో పాటు వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేయించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఘనంగా'శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్' ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలుజూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ శ్రీ కృష్ణ నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో 2026-27 విద్యాసంవత్సరానికి గాను 'ఇన్వెస్టిచర్ సెర్మనీ' (లీడర్‌షిప్ బ్యాడ్జల ప్రదానోత్సవం) కార్యక్రమం కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఎంతో కోలాహలంగా,ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు వి.నవీన్ యాదవ్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే) ఎ.తులసి రాజ్ గోకుల్(తెలంగాణ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది), వి.చిన్న శ్రీశైలం యాదవ్ (తెలంగాణ బిసి జేఏసీ చైర్మన్) కు పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఛైర్‌పర్సన్స్ బి.భవాని శంకర్,శ్రీమతి శిరీష శంకర్, ప్రిన్సిపాల్ గాయత్రి చే జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎమ్మెల్యే వి .నవీన్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించడంతో కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది.పాఠశాల ఛైర్‌పర్సన్ భవాని శంకర్ మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం కొత్తగా ఎన్నుకోబడిన స్కూల్ కేబినెట్ వివిధ క్లబ్ ప్రతినిధులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా గౌరవ సూచకమైన బ్యాడ్జలను పిన్ చేసి,వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్ పాస్ట్ , స్వాగత నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అంతేకాకుండా విద్యార్థులు ప్రదర్శించిన ఏరోబిక్స్,కరాటే,యోగా,లైవ్ ఆర్ట్ షో ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం ముఖ్య అతిధుల ని ఘనంగా సత్కరించింది.చివరిగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం Regd.No. 914/2015 JSS JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

జనోదయ వాస్తవం
తెలుగు దినపత్రికలకు
జిల్లా ప్రతినిధులు కావలెను
అశేష పారకాదరణ ఉన్న వాస్తవం, జనోదయ తెలుగు దినపత్రికలకు అన్ని జిల్లాల నుంచి జిల్లా ప్రతినిధులు కావలెను.
జర్నలిజం మీద పూర్తి స్థాయి పట్టు ఉండి జిల్లా రాజకీయ,సామాజిక, ఆర్థిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉండి...
ప్రజా సమస్యల మీద నాణ్యమైన కథనాలు , ప్రజలకు ఉపయుక్తమైన వార్తలను అందించగలిగే సామర్థ్యం ఉన్న పాత్రికేయులకు ఆహ్వానం.
ఎలాంటి టార్గెట్‌లు ,మంత్లీ కట్టడాలు ఉండవు
క్షేత్రస్థాయిలో తిరిగి కథనాలు రాయాల్సి ఉంటుంది
తెలుగు భాషలో మంచి నైపుణ్యం, వార్త రచనలో అనుభవం ఉండాలి
సంప్రదించాల్సిన వాట్సాప్ నంబర్
8074124190
9618616110

సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణా రెడ్డి సంపాదకత్వం,సారధ్యంలో నీతిని వీడకుండా నిజాన్ని కప్పిపుచ్చకుండా ఉన్నది ఉన్నట్లుగా 5యేండ్లుగా నిరాటకంగా వెలువడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠాకాదరణ పొందిన నిఖార్సయిన తెలుగు డిజిటల్ దినపత్రిక వాస్తవం మీడియాకు ఖాళీల మేర విలేకర్లు కావలెను
విలేకర్లు కావలెను
అదుపులేని విమర్శలు అనవసర శపథాలు సీఎం నోటి నుంచి ఆ మాటలా?
వివరాలకు..
9618616110
8074124190
వాస్తవం డెయిలీ.ఇన్ ఉన్నది ఉన్నట్లుగా

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# మేడిపల్లి మండల నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ముఖ్య అతిథులుగా హాజరైన కొత్త కిషోర్ గౌడ్, తుంగతుర్తి రవి, బండి శ్రీ రాములు, బొమ్మక్ కళ్యాణ్,పోగుల దిలీప్ రెడ్డి**


**మేడిపల్లి : వాస్తవం**

మేడిపల్లి మండల నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఏర్పాటుకు సంబంధించి ఈరోజు బోడుప్పల్‌లో సమావేశం నిర్వహించారు. గతంలో నాలుగు డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న కమిటీలను విలీనం చేసి మండల స్థాయిలో ఏకీకృత కమిటీని ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, 10వ డివిజన్ అధ్యక్షులు బండి శ్రీరాములు, 11వ డివిజన్ బోడుప్పల్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, 12వ డివిజన్ చెంగిచర్ల అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి పాల్గొన్నారు. నూతన కమిటీలో అధ్యక్షులుగా అవదూత రమేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా సాయి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా సతీష్ కుమార్ ఎన్నిక



య్యారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండలంలోని నాయీ బ్రాహ్మణులను ఐక్యంగా ఉంటూ సంఘ అభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే సంఘ బలోపేతానికి నూతన కమిటీ సమిష్టిగా పనిచేసి నాయీ బ్రాహ్మణుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రమేష్,రవి,దయానంద్,సాయన్న,ఆంజనేయులు, శ్రీనివాస్,నరసింహ, సుదర్శన్, యాకయ్య,యాదగిరి,నరేష్, నారాయణ దాస్ రాజు,భూపాల్,బాలు,సతీష్ పాల్గొన్నారు.

## మేడిపల్లి డివిజన్ పర్వతపూర్‌లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన తుంగతుర్తి రవి



**మేడిపల్లి : వాస్తవం**

మేడిపల్లి డివిజన్ పరిధిలోని పర్వతపూర్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పరిశీలించారు. ఈ సందర్భంగా పర్వతపూర్‌కు సంబంధించిన బూత్‌లలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించిన ఆయన, అర్హులైన ప్రతి ఓటరు ఆగస్టు 3వ తేదీలోపు తమ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తి చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు. 520నుండి 526 వరకు బూత్‌లవారీగా మిగిలి ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసి, ఎలాంటి అర్హులైన ఓటరు కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా అధికారులు, బూత్ స్థాయి సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో రమేష్,నాగేష్, సాయిరాం గౌడ్,అమర్ నాథ్,నటరాజ్,ప్రణయ్ వి ఎల్ ఓ బి ఎల్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు

**విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిద్దాం**

**ఏఐఎస్ఎఫ్ సభ్యత్వాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**

**మేడిపల్లి : వాస్తవం**





శుక్రవారం నాడు ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని శ్రీ నారాయణ జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు సభ్యత్వాలు అందించి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ..నాణ్యమైన విద్య, విద్యార్థుల హక్కుల పరిరక్షణ మరియు సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక చైతన్యం పెంపొందించుకోవాలని, పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ.. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయకుండా కాలయాపన చేస్తున్నారు. పేద వాడికి నాణ్యమైన ఉచిత విద్య అందకుండా కుట్రలు చేస్తున్నారు. విద్యారంగంలో ఎదురవుతున్న సవాళ్లపై పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏఫ్ మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి ఎండి, అన్వర్ , ఉపాధ్యక్షుడు హరీష్ , కృష్ణ , భరత్ , అరవింద్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం

**వాస్తవం : గోదావరిఖని**



మేము సైతం సమాజానికి సేవ చేయాలనే భావన యువతలో అధికమవుతున్నది కొంతమంది ఇప్పటికే వివిధ సంఘాలు స్థాపించి లేదా గ్రామాల్లో ఒక్క టిగా అయి తమ సమీపంలో ఆపదలో ఉన్న వారికి ఆప న్నహస్తం అందిస్తున్నారు. సరదాలు.. షాపింగ్..సినిమా.. యువత అంటే ఇంతేనా కాదు. అంతకుమించి అని నిరూపిస్తున్నారు ఈ యువకులు కష్టాల్లో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించి పెద్ద మనసు చాటుకుంటున్నారు మానవ త్వం మురిసేలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించాలి

**రైతులను క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు కలవాలి**

**ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి**

**అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ఎల్ నినో ప్రభావంపై ప్రజలు,రైతులకు అవగాహన కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, హౌసింగ్ ఏఈలు, ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో సాగు విస్తీర్ణం, ప్రస్తుతం ఏ ఏ పంటలు వేశారో ఆరా తీశారు. అన్ని మండలాల్లో భూగర్భ జలాల పరిస్థితిపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహనకల్పించాలని సూచించారు. పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. వాటికి కావలసిన అన్ని విత్తనాలు, మొక్కలు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సంయుక్తంగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం రైతులకు అవగాహన సమావేశాలు మరిన్ని నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో తెలంగాణ జలసిరి కింద జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రెసిడెన్షియల్, ఇతర విద్యాలయాల్లో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి.. పనులు మొదలు పెట్టాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ,మున్సిపాలిటీ పరిధిలో అన్ని భవనాలు,ఇండ్లలో ఇంకుడు గుంతలు నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన భవనాల అనుమతిలో ఇంకుడు గుంతలు ఉంటేనే పర్మిషన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు బోర్ వెల్స్ రీచార్జ్ పనులు ముమ్మరంగా చేయించాలని తెలిపారు. భూ గర్భ జలాల లభ్యత, భవిష్యత్తు అవసరాలపై రైతులకు వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సంయుక్తంగా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పంట కుంటలు, ఊట కుంట పూర్తి చేయాలని ఆదేశించారు. వాన నీటిని సంరక్షిస్తే భవిష్యత్ లో ఎంతో మేలు చేకూరుతుందని, భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, ప్రారంభమైన నిర్మాణాలు, పూర్తయిన ఇండ్ల వివరాలను మండలాల వారీగా అధికారులను



అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. రెండో దశలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను ఆరా తీశారు. ఇండ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం,నిర్మాణ సామగ్రి అందుబాటులో పెట్టడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ సహకారం అందించాలని సూచించారు. ప్రతి ఇంటి నిర్మాణం వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, అధికారులు ఉన్నారు.

# కాటారం మండల ప్రజా పరిషత్ సమావేశం

**అభివృద్ధి, ప్రజా సమస్యలపై విస్తృత చర్చ**

**బయ్యారం, ప్రతాపగిరిలో ధాన్యం**

**కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి**

**వాస్తవం : కాటారం**

కాటారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి పి. బాలకృష్ణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రత్యేక అధికారి సూచించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు బయ్యారం, ప్రతాపగిరి గ్రామాల్లో రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో శాంతిభద్రతలు పరిశుభ్రత,ప్రజా ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ -ఆహార భద్రత పథకం అమలుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మండలంలో కొత్తగా 1,576 రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. అలాగే 12,826 రేషన్ కార్డుదారులకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్‌ను ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని మండలంలో 100 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు.సమావేశంలో ఎంపీడీవో అడ్డూరి బాబు,ఏఎంసీ చైర్‌పర్సన్ పంత కానీ తిరుమల, పీఏసీఎస్ చైర్మన్,వివిధ శాఖల మండల అధికారులు,గ్రామ సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు





జనోదయ వాస్తవం
RNI No - APTEL/2022/81596
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా

తెలుగు దినపత్రికలకు

జిల్లా ప్రతినిధులు కావలెను

అశేష పాఠకాదరణ ఉన్న వాస్తవం, జనోదయ తెలుగు దినపత్రికలకు అన్ని జిల్లాల నుంచి జిల్లా ప్రతినిధులు కావలెను.
జర్నలిజం మీద పూర్తి స్థాయి పట్టు ఉండి జిల్లా రాజకీయ,సామాజిక, ఆర్థిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉండి...
ప్రజా సమస్యల మీద నాణ్యమైన కథనాలు , ప్రజలకు ఉపయుక్తమైన వార్తలను అందించగలిగే సామర్థ్యం ఉన్న పాత్రికేయులకు ఆహ్వానం.

ఎలాంటి టార్గెట్‌లు ,మంత్లీ కట్టడాలు ఉండవు

క్షేత్రస్థాయిలో తిరిగి కథనాలు రాయాల్సి ఉంటుంది

తెలుగు భాషలో మంచి నైపుణ్యం,
వార్త రచనలో అనుభవం ఉండాలి

సంప్రదించాల్సిన
వాట్సాప్ నంబర్
8074124190
9618616110


# శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్

**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**స్వీయారక్షణార్థం గ్రామాల్లో సీసీ**

**టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే**

**పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**సరైన పత్రాలు లేని 39 ద్విచక్ర వాహనాలు గుర్తింపు**

**వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు**

**వాస్తవం : కోనరావుపేట**

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు శుక్రవారం వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి, కమ్మరి పేట తండాలల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 39 ద్విచక్ర వాహనాలను గుర్తించి,సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేసి, వారి ప్రస్తుత కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కాలనిలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా,నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు.ఈకార్యక్రమంలో చందుర్తి సర్కిల్ సిఐ కట్ల రవీందర్,ఎస్ఐలు ప్రశాంత్ రెడ్డి,జిల్లెల్ల రమేష్,మోతిలాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# తల్లి పాల వారోత్సవాలను జయప్రదం చేయండి

**తల్లి పాల వారోత్సవాలను జయప్రదం చేయండి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి ఎంజేలా అల్ఫ్రేడ్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి ఎంజేలా అల్ఫ్రేడ్ పిలుపునిచ్చారు.డాక్టర్ జి ఎంజేలా అల్ఫ్రేడ్ శుక్రవారం వివరిస్తూ... తల్లి పాల ప్రాముఖ్యతను గుర్తించి మొదటి 6 నెలలు తల్లి పాలను మాత్రమే తాగించాలని,కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొలెస్ట్రాశీ అంటారని, ఇందులో ప్రోటీన్లు, రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని, వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని, ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని, ఇవి అమృతంతో సమానమని పేరుకొన్నారు.ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారని అప్పుడే పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా ఉంచడంలో తోడ్పడతాయని అంతేకాక, కామెర్లు, విరేచనాల వంటి ప్రమాదకరమైన రోగాల నుండి కాపాడతాయని తెలిపారు.6 నెలలదాకా తల్లిపాలివ్వటం అత్యంత ప్రయోజనకరమని,తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన పుష్టికరమైన ఆహారం, సీసా పాలు త్రాగే పిల్లల కన్నా తల్లిపాలు త్రాగే పిల్లలు ఎక్కువ బలంగా తెలివిగా వుంటారు వారికి రోగాలను ఎదుర్కునే శక్తి ఎక్కువగా ఉంటుందని,తల్లి పాలు తేలికగా అరుగుతాయి. ఇవి శుభ్రంగా, ఎటువంటి క్రిములు లేకుండా ఉంటాయని,తల్లిపాలు పిల్లలను శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా, చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయని, తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడతా యని,బిడ్డకు పాలు త్రాగించే తల్లికి మనసులో తృప్తితో బాటు, నెలసరిలో రక్తస్రావం కూడా తక్కువగా ఉంటుంది. పాలిచ్చినంత కాలం గర్భం రాకుండా గర్భ నిరోధకంగా కూడా పని చేస్తుందని,కేవలం తల్లిపాలే బిడ్డ యొక్క మానసిక, శారీరక వికాసానికి అవసరమైన పోషణ ఇస్తాయని,వగలూ,రాత్రీ కలిపి బిడ్డకు కనీసం 8-10 సార్లు పాలివ్వాలని,పుట్టిన దగ్గర నుండి 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని పై ఆహారం వద్దని,7 నుండి 8 నెలల వయస్సు లో తల్లిపాల తో పాటు 3 సార్లు పై ఆహారం ఇవ్వాలని,9 నుండి 11 నెలలు, తల్లిపాల తో పాటు 4 సార్లుపై ఆహారం ఇవ్వాలని తెలిపారు.బిడ్డ పుట్టిన గంటలోగా తల్లిపాలు త్రాగించాలి దీనివల్ల పాలు బాగా పడి బిడ్డకు సమృద్ధిగా పాలు లభిస్తాయని,కాన్పు కాగానే వచ్చే మొదటి చిక్కని, పసుపు రంగులో ఉండే ముర్రుపాలు బిడ్డకు తప్పక త్రాగించాలని, సంపూర్ణ పోషకవిలువలతో కూడిన ఈ ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయని,తల్లికి లేదా బిడ్డకు ఒకవేళ ఒంట్లో బాగా లేక పోయిన బిడ్డకు పాలివ్వడం మానవద్దని, బిడ్డకు ఒకవేళ విరేచనాలు అవుతున్నా తప్పకుండా తల్లిపాలే ఇవ్వాలని,తల్లి ఎప్పుడు తగినంత సంతులిత ఆహారం తీసుకుంటూ ఉండాలని,పంచదార నీళ్ళు తేనె, ఆవుపాలు లేదా మేకపాలు,వస, గోమూత్రం బిడ్డకు పట్టవద్దని, నెలలు పూర్తయ్యే వరకు బిడ్డను తల్లి పాలు తప్ప మరి ఏ ఇతర పదార్థాలు ఇవ్వవద్ద ని, బిడ్డకు ఏ రుతువులోనైనా మంచినీరు పట్టనక్కర లేదని,సీసా పాలు కూడా ఇవ్వవద్దని పేర్కొన్నారు.



# తవ్వి వదిలేశారు

**లింగాపురం రోడ్డు దుస్థితి**

**నరకయాతన పడుతున్న గ్రామస్తులు**

**మంజూరైందని తవ్వేశారు.. 3 ఏళ్లుగా పనులు లేవు**

**గుంతలు, బురద, దోమలు.. అంబులెన్స్ కూడా రాని పరిస్థితి**

**చర్ల : వాస్తవం**





అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం లింగాపురం గ్రామం.రోడ్డు మంజూరైందని చెప్పి అధికారులు,కాంట్రాక్టర్లు గతంలో రోడ్డును తవ్వేసి వెళ్లిపోయారు. ఆ తర్వాత పనులు ప్రారంభించకుండా పూర్తిగా గాలికొదిలేశారు. ఇప్పుడు అసలే వర్షాకాలం ఫలితంగా ఈ మార్గం ఇప్పుడు గుంతలమయం – బురదకూపంగా మారింది. వర్షం పడితే నీరు నిలిచి నడవడానికి కూడా వీలులేకుండా పోయింది. ప్రమాదకర ప్రయాణం: ద్విచక్ర వాహనదారులు బురదలో జారి కింద పడుతున్నారు. రోజూ చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి.నీటి నిల్వలవల్ల దోమల బెడద,రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలవడంతో దోమలు విపరీతంగా పెరిగాయి. మలేరియా, డెంగ్యూ భయం వెంటాడుతోంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, కాలినడక ప్రయాణికులు బురదలో కాళ్లు ఇరుక్కుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అంబులెన్స్ కానీ, అగ్నిమాపక వాహనం కానీ గ్రామంలోకి రాలేని దుస్థితి. రోగిని చంకలపై మోసుకెళ్లాల్సిన పరిస్థితి.ఈ రోడ్డు దుస్థితిపై లింగాపురం గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."మంజూరైందని చెప్పి తవ్వి వదిలేశారు. ఓట్లకు వచ్చినప్పుడు మాత్రం అన్ని వాగ్దానాలు చేస్తారు"అని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే ఈ రోడ్డు పనులను పూర్తి చేసి తమ ఇబ్బందులను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు..గుంతల్లో నిలిచిన మురికి నీరు – దోమలకు నిలయంగా మారిన

# మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై యుద్ధం

**ఆగష్టు 10 జైల్ భరోకు గ్రామ గ్రామాన ప్రచారం**

**సీఐటీయూ,ఏఐకేఎస్,ఏఐఏడబ్ల్యూయు సంయుక్త ఆందోళన**

**"కార్పోరేట్లకు దేశాన్ని అమ్ముతున్న బీజేపీ ప్రభుత్వం"**

**చర్ల : వాస్తవం**



నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ చర్ల మండల వ్యాప్తంగా సీఐటీయూ, ఏఐకేఎస్,ఏఐఏడబ్ల్యూయు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఆగష్టు 10న జరిగే "జైల్ భరో" కార్యక్రమాన్ని క్విట్ ఇండియా స్ఫూర్తితో జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బందెల చంటి, రైతు సంఘం మండల కార్యదర్శి నల్లగట్ల నర్సింహమూర్తి పాల్గొని గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...– ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతోంది మోడీ ప్రభుత్వం. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజా సంపదను దోచుకుంటుంది.– 29 కార్మిక చట్టాలను మార్చి 8 గంటల పని హక్కు, ఉద్యోగ భద్రత, కనీస వేతనం, సంఘం హక్కులను హరిస్తోంది–గిట్టుబాటు ధరల చట్టం చేయాలని రైతులు కోరుతున్నా పట్టించుకోవడం లేదు.– అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు చేసి పత్తి,మొక్కజొన్న,పాడి ఉత్పత్తులు, కోడి కాళ్లను దిగుమతి చేస్తున్నారు. వాటిని వెంటనే రద్దు చేయాలి.–మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి గ్రామీణ పేదలకు అన్యాయం చేసింది.నూతన విత్తన చట్టం, విద్యుత్ చట్టం, వీబీజీరామ్ జి చట్టం తెచ్చి ప్రజలపై భారాలు మోపుతోందిఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగష్టు 10న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.చర్ల మండలంలో గ్రామాల్లోప్రచారం నిర్వహిస్తున్న సీఐటీయూ,ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయు నాయకులు

# పొంగిపొర్లుతున్న మూల వాగు నీటి ప్రవాహం

**బ్లాకేజీ క్లియరెన్స్‌లో అధికారులు బావుసాయిపేట**

**వెంకటరావుపేట కాజ్ వే చెట్లను జెసిబి తో తొలగింపు**

**తహసీల్దార్ వరలక్ష్మి, సర్పంచ్ షేక్ యాస్మిన్ పరిశీలన**

**వాస్తవం : కోనరావుపేట**





కోనరావుపేట మండలం బావుసాయిపేట–వెంకటరావుపేట గ్రామాల మధ్య ప్రవహిస్తున్న మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.మండలంలోని నిమ్మపల్లి చెరువు అలుగు దూకడంతో మూల వాగు భారీగా ప్రవహిస్తుంది. కాజ్ వే పైపుల్లో చెట్ల కొమ్మలు, వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి, కాజ్ వే కోతకు గురయ్యే ప్రమాదం తలెత్తింది. సమాచారం అందుకున్న కోనరావుపేట తహసీల్దార్ వరలక్ష్మి, బావుసాయిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ షేక్ యాస్మిన్ శుక్రవారం ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే జేసీబీ యంత్రాన్ని రప్పించి కాజ్ వే పైపుల్లో చిక్కుకున్న చెట్లు, కట్టెలను తొలగించే చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహం సాఫీగా సాగేలా పనులను వేగవంతం చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వరలక్ష్మి మాట్లాడుతూ...వరద ఉధృతి దృష్ట్యా ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, కాజ్ వే దాటేందుకు సాహసాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. కోత నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## పాలట గ్రామంలో ఘనంగా వన మహోత్సవం

**సర్పంచ్ నీలం సాయి కుమార్ గౌడ్**



**వాస్తవం : మనోహరాబాద్**

మనోహరాబాద్ మండలంలోని పాలాట గ్రామంలో సర్పంచ్ నీలం సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా సర్పంచ్ నీలం సాయి కుమార్ గౌడ్ పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బ్యాగరి వెంకటేష్,కొత్తపల్లి మధు,మంచి శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి మహేందర్,సీనియర్ మెట్ బిక్షపతి,ఉపాధి హామీ కూలీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వాస్తవం : మాడుగుల**

కల్వకుర్తి నియోజకవర్గం.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాడ్గుల మండలంలో నిర్వహించిన 'జలసిరి' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్మించిన మ్యాజిక్ సోక్ పిట్ కమ్యూనిటీ సోక్ పిట్లను.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా మురుగు నీటి నిర్వహణ మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు ఎంతో తోడ్పాటు అందనుంది.అనంతరం రైతు వేదికలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో.ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు, మండల స్థాయి అధికారులు, తహసీల్దార్. వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొని మండల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలు, తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతులు మరియు ఇతర పరిపాలనా అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా.ఎమ్మెల్యే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ అభివృద్ధి.సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**ప్రమాదకర మూలమలుపు వద్ద**

## చెట్ల కొమ్మలు,పొదలు తొలగింపు



**వాస్తవం : చందుర్తి**

వేములవాడ–కోరుట్ల ప్రధాన రహదారిలోని చందుర్తి మండల కేంద్రం నుండి మల్యాల గ్రామం వరకు ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద చెట్ల కొమ్మలను, పొదలను పోలీసుల సహకారంతో చందుర్తి సిఐ కట్ల రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. రెండు గ్రామాల మధ్య ఉన్న మూలమలుపు వద్ద పలుమార్లు ప్రమాదాలు జరిగాయని,తాజాగా కారు ప్రమాదానికి గురైందని గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టి చెట్టు కొమ్మలను జెసిబి తో తొలగించి ట్రాక్టర్ బ్లేడుతో పొదలను శుభ్రపరిచారు. ఎదురెదురుగా వచ్చే వాహనాలకు చూపు కనిపించేలా చర్యలు చేపట్టినట్లు సిఐ కట్ల రవీందర్ తెలిపారు.రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.